క్లుప్తంగా

నేడు శమీపూజ

షాద్‌నగర్: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నేడు(సోమవారం) విజయదశమి శమీపూజ నిర్వహిస్తామని వీహెచ్‌పీ క్షేత్రప్రముఖ్ బండారిరమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సా. 4గంటలకు పట్టణంలోని శివమారుతీ గీతా మందిరం నుంచి ప్రారంభమయ్యే భగవత్ సమేత పల్లకీ సేవ పురవీధుల మీదుగా పాలశీతలీకరణ కేంద్రం వరకు చేరుకుంటుందని తెలిపారు. విజయదశమి శమీపూజతో హిందూ సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకుంటూ, మన వారసత్వ సంపదను అందరికీ తెలియచేస్తూ, ప్రజలను జాగృతం చేయడంతో పాటుగా హిందువులను సంఘటితం చేయవచ్చన్నారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ నరేందర్ పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

క్రీడలతో ఐకమత్యం



బహుమతులు ప్రదానం చేస్తున్న సర్పంచ్

కొందుర్గు: క్రీడలతో స్నేహభావంతో పాటు యువతలో ఐకమత్యం పెంపొందుతుందని సర్పంచ్ నర్సింహారెడ్డి అన్నారు. మండలంలోని ముట్పూర్‌లో మూడు రోజులుగా జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. ఈ టోర్నీలో ముట్పూర్ సీ టీం విజయం సాధించింది. ఏ టీం రన్నర్‌గా నిలిచింది. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.10 వేలు సర్పంచ్ నర్సింహారెడ్డి అందించగా ద్వితీయ బహుమతి రూ. 5 వేలు బుయ్యని యాదయ్య అందజేశారు. అదేవిధంగా కనకమామిడి అంజయ్య క్రీడాకారులకు షీల్డ్‌లు బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు కార్తిక్ రెడ్డి, మహేందర్, అనిల్, నరేష్, సురేష్, భరత్, మల్లేష్, సత్యం నిర్వాహకులు నరేందర్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయండి

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



నియామకపత్రం అందజేస్తున్న దశరథ్‌నాయక్

కడ్తాల్: బీఆర్‌ఎస్ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని జెడ్పీటీసీ దశరథ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని న్యామతాపూర్‌లో గ్రామ కమిటీ అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఆదివారం బూత్ కమిటీని ఎన్నుకున్నారు. జెడ్పీటీసీ మాట్లాడుతూ.. కల్వకుర్తి నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందన్నారు. అనంతరం బూత్ కమిటీ సభ్యులకు నియామకపత్రం అందజేశారు. రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, సర్పంచ్ రవీందర్‌రెడ్డి, ఎంపీటీసీ గోపాల్, నాయకులు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న ఫొటోగ్రాఫర్లు

తలకొండపల్లి: మండల కేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్.. ఇటీవల బ్రెయిన్‌స్ట్రోక్ రావడంతో పక్షవాతానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న ఫొటోగ్రాఫర్ల జిల్లా సంక్షేమ సంఘం సభ్యులు.. ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు రూ.10 వేలు, స్థానిక మండల కార్యవర్గం రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు శివలింగంగౌడ్, మండల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

కృష్ణకు ఘన సన్మానం



కృష్ణను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

తలకొండపల్లి: కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డిగ్రీ కృష్ణను ఆ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. డిగ్రీ కృష్ణ ఇటీవల ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీచంద్‌రెడ్డి నియామకపత్రాన్ని కృష్ణకు అందజేశారు. ఆదివారం మండలంలోని రామకృష్ణాపురంలో కాంగ్రెస్ నేతలు కృష్ణను సన్మానించారు. రామకృష్ణ, సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దశరథం, డీసీసీ ప్రధాన కార్యదర్శి రవీందర్‌యాదవ్, సోషల్ మీడియా అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ అజీం, ఎస్సీసెల్ మండల చైర్మన్ చెన్నకేశవులు, ఎన్‌ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు రమేష్, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



చేవెళ్ల: లక్ష్మీవెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద..



కేశంపేట: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



షాద్‌నగర్‌రూరల్‌లో..



చేవెళ్ల: బతుకమ్మ ఆడుతున్న మహిళలు



చిలుకూరులో బతుకమ్మలతో మహిళలు

అంబరాన్నంటిన సద్దుల సంబురం

సద్దుల బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఆదివారం మహిళలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు. రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను ఒకచోట చేర్చి పాటలు పాడారు. అడుగులో అడుగు వేస్తూ చప్పట్లు కొడుతూ కలియ తిరిగారు. అనంతరం చెరువులో బతుకమ్మలను వదిలారు. బతుకమ్మ పాటలతో యువత హోరెత్తించారు. తెలంగాణ సాంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా బతుకమ్మ వేడుకలను జరుపుకొన్నారు.

–సాక్షి, నెట్‌వర్క్



చేవెళ్ల : పామెన గ్రామంలో



షాబాద్‌లో బతుకమ్మలతో చిన్నారులు



షాబాద్‌లో బతుకమ్మతో మహిళలు



షాబాద్‌లో..



షాద్‌నగర్‌రూరల్: బతుకమ్మతో యువతులు



షాబాద్: బహుమతులు అందజేస్తున్న సర్పంచ్



మొయినాబాద్: పెద్దమంగళారంలో..



మొయినాబాద్‌లో..



కొత్తూరు: బతుకమ్మలతో కాలనీవాసులు

క్రీడాకారులను ప్రోత్సహిస్తాం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



క్రీడాకారులకు టీషర్టులు అందజేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: క్రీడలు యువతలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎల్మినేడులో వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన కుమారుడు మంచిరెడ్డి విక్రమ్‌రెడ్డి స్మారకార్థం ఎల్మినేడు ప్రీమియర్ లీగ్‌ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మంచిరెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి సంవత్సరం విక్రమ్‌రెడ్డి పేరుమీద ఇలాంటి ఆటలు నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. ఎంపీపీ కృపేశ్, వైస్ ఎంపీపీ మంచిరెడ్డి వెంకటప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ అశోకవర్దన్ రెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు నర్సింహ, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వరస్వామికి పూజలు

కడ్తాల్: మండల కేంద్రంలోని కాటమయ్య ఆలయంలో కొలువైయున్న కంఠమహేశ్వర స్వామికి గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, అర్చనలు నిర్వహించారు. పాడి పంటలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండేలా దీవించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం మండల అధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సుధాకర్‌గౌడ్, నాయకులు యాదయ్యగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రమేశ్‌గౌడ్, కేశవులుగౌడ్, శ్రీరాములుగౌడ్, జంగయ్యగౌడ్, శంకరయ్య, రవిగౌడ్ తదితరులు ఉన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

మొయినాబాద్‌రూరల్: చేవెళ్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని ఎత్‌మార్‌పల్లి, నక్కలపల్లి, తోల్‌కట్ట గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో గడపగడపకూ వెళ్లి మూడోసారి ఆశీర్వదించాలని కోరారు. కాంగ్రెస్ హయాంలో ఏమి జరిగిందో తెలుసుకోవాలని, ప్రస్తుతం 10 సంవత్సరాల్లో బీఆర్‌ఎస్ చేసిన అభివృద్ధి, సంక్షేమాలను తెలుసుకొని బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని కోరారు. బీఆర్‌ఎస్ పాలనలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అభివృద్ధి, సంక్షేమ పథకాలు పేదలకు అందుతున్నాయని చెప్పారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని, అలాగే, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కాలె శ్రీకాంత్, బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు జీవంత, అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవియాదవ్, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్, మాజీ చైర్మన్ దారెడ్డి వెంకట్‌రెడ్డి, జిల్లా నాయకులు చింతకింది ప్రవీణ్‌రెడ్డి, రవీందర్ రెడ్డి, జగన్‌మోహన్, సర్పంచ్‌లు గుండాల నవనీత రాజు, ఎంపీటీసీ రవీందర్ పాల్గొన్నారు.

మా సమస్యలు పరిష్కరించండి

ఆయా గ్రామాల్లో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. నక్కలపల్లి–హైతాబాద్ మధ్యలో ఉన్న ఈసీవాగు బ్రిడ్జిని నిర్మించేందుకు కృషి చేయాలని కోరారు. ఎత్‌మార్‌పల్లిలో గ్రామాలకు బస్సులు రావడం లేదని తెలిపారు. తోల్‌కట్టలో గ్రామ ప్రజాప్రతినిధులు ప్లాట్ల విషయంలో రాజకీయం చేస్తున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయా గ్రామాల్లో వివిధ సమస్యలపై తెలిపిన వాటిని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య స్పందించి ఎన్నికల తరువాత సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు.

షాద్‌నగర్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

● మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కొత్తూరు: త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. అనంతరం వారి సమక్షంలో ఎంపీటీసీ ఇందూరి సత్యమ్మతో పాటు భారీ సంఖ్యలో ఆయా పార్టీలకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పార్టీ ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్ పార్టీ వైఫల్యాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మామిడి శ్యాంసుందర్ రెడ్డి, జే. సుదర్శన్‌గౌడ్, దేవేందర్‌ముదిరాజ్, శ్రీను, క్రాంతిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, జంగ నర్సింహ్మా, మహేందర్, కృష్ణ, గోవింద్, జగన్, కుమార్‌గౌడ్, శంకరయ్య, నవీన్‌చారి, హసన్ పాల్గొన్నారు.

ప్రజలు మార్పు కోరుకుంటున్నారు..

మొయినాబాద్‌రూరల్: ప్రజలు మార్పు కోరుకుంటున్నారని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకులు సంజీవ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అజీజ్ నగర్ సమీపంలో గల కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో చేసిందేమి లేదన్నారు. హామీలు తప్ప అభివృద్ధి చేయలేదన్నారు. కేవలం సంక్షేమ పథకాలతోనే పబ్బం గడుతున్నారని ఆరోపించారు. గ్రామాల్లో ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీకి గుడ్‌బై చెప్పటానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

కొందుర్గు: కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేదల అభ్యున్నతి సాధ్యమవుతుందని పీసీసీ ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి అన్నారు. ఆదివారం ఆయన మండలంలోని చుక్కమెట్టు గ్రామస్తులతో మాట్లాడారు. నిరుపేదలకు భూములు పంపిణీ చేయడం, పేదలకు ఇండ్లు నిర్మించడం వంటి ఎన్నో పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. మరోసారి కాంగ్రెస్ పార్టీని ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం ముట్పూర్, మహదేవ్‌పూర్ తదితర గ్రామాల్లో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు పురుషోత్తం రెడ్డి, రామ్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అంజయ్య, శివ, ద్విజేందర్, శేఖర్, శ్రీను, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరుతున్న చుక్కమెట్టు గ్రామస్తులు



మొయినాబాద్‌రూరల్: అమ్మాపూర్‌లో దుర్గామాత పూజలో పాల్గొన్న భక్తులు



షాబాద్: దుర్గామాతకు పూజలు చేస్తున్న బీజేపీ మండల అధ్యక్షుడు కిరణ్, గ్రామస్తులు



మొయినాబాద్‌రూరల్: అజీజ్‌నగర్‌లో పూజల్లో పాల్గొన్న భక్తులు

దుర్గామాతగా
అమ్మవారు

దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం ఆయా మండలపాల వద్ద పూజరులు చండీయాగం, కుంకుమార్చన, అర్చనలు, హారతులు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, అమ్మవారి దర్శనం కల్పించారు. పలు మండపాల వద్ద నిర్వాహకులు అన్నదానం చేశారు.

–సాక్షి, నెట్‌వర్క్



చేవెళ్ల: నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రథంపై విహరిస్తున్న స్వామివారు



చేవెళ్ల: దుర్గామాత మండపం వద్ద చండీయాగం చేస్తున్న భక్తులు



చేవెళ్లలోని కొనగట్టు శివాలయంలో కిటకిటలాడుతున్న భక్తులు



షాబాద్: మాచన్‌పల్లిలో దుర్గామాతకు పూజలు చేస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి, తదితరులు

అంజన్న గెలుపు ఖాయం

● ఎంపీపీ రవీందర్‌యాదవ్

కేశంపేట: నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ విజయం సాధిస్తుందని, ముచ్చటగా మూడోసారి అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా గెలుపు ఖాయమని ఎంపీపీ రవీందర్‌యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని సంగెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ రవీందర్‌యాదవ్ హాజరై మాట్లాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారని తెలిపారు. కుల వృత్తులకు ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. ఎన్నికల సమయంలో కొన్ని పార్టీల నాయకులు స్వార్థ ప్రయోజనాకోసం, అధికార దాహంతో మాట్లాడుతున్నారని, వారి మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. రానున్న ఎన్నికల్లో ప్రతిఒక్కరు బీఆర్‌ఎస్ పార్టీకి ఓటువేసి అంజన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణగౌడ్, సింగిల్‌విండో చైర్మన్ జగదీష్‌గౌడ్, నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేష్, వేణుగోపాల్‌చారి, బాలస్వామి, బాల్‌రాజ్, విష్ణు, తిరుమలేష్, యాదగిరి, కృష్ణయాదవ్, జంగయ్య, భగవాన్ రెడ్డి, యాదగిరి, కుమార్‌యాదవ్ పాల్గొన్నారు.



కార్యకర్తలనుద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ

కల్వకుర్తిలో బీజేపీదే విజయం



పోలెపల్లిలో బీజేపీ కార్యాలయ ప్రారంభోత్సవం నాయకులు

ఆమనగల్లు: కల్వకుర్తి నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి ఆచారి విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పనిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ కండె హరిప్రసాద్ కోరారు. ఆమనగల్లు మండలం పోలెపల్లిలో బీజేపీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతి పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. మరోమారు మాయ మాటలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీఆర్‌ఎస్‌కు బీజేపీనే ప్రత్యామ్నాయమన్నారు. కల్వకుర్తిలో బీజేపీ అభ్యర్థి ఆచారి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి ఒగ్గు ప్రభాకర్, నాయకులు నర్సింహ, రవి, శ్రీశైలం, సైదులు పాల్గొన్నారు.